# నాగరికతకు చిరునామా జపాన్ దేశం

బహు దూరపు బాటసారిని
బహు దేశ విహారిని
-: డోలేంద్ర :-

తిరిగే కాలు తిట్టే నోరు పూరో వుండలేవు; ఆ రెండు దుర్లక్షణాలూ నాకు పూర్తిగా వున్నాయి. ప్రపంచంలో ఏ మారుమూలలకు వెళ్లే ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోలేక పోవడం నా బలహీనత. మూడు రోజుల నుంచి జపాన్‌లో మకాం. టోక్యో నగరంలో బస. పర్యాటకులుగా అయితే ఈ నగరానికి రానవసరమే లేదు. టూరిస్టులు చూడదగిన ఆకర్షణీయ స్థలాలేవీ లేవి



జపనీయుల సాంకేతిక పరిజ్ఞానానికి సజీవ సాక్ష్యం - ఈ బుల్లెట్ ట్రైన్. గంటకు మూడు వందల యాభై కిలోమీటర్ల వేగంతో పరుగెత్తే రైలు ఇది.

క్కడ. కానీ నాగరిక సమాజం ఎట్లా వుంటుందో, ఎట్లా వుండాలో చూడాలనుకున్న వారు మాత్రం తప్పనిసరిగా చూసి తీరాల్సిన ప్రదేశం, దేశం జపాన్. మరీ ముఖ్యంగా టోక్యో నగరం. మొదటి సారిగా అమెరికాకు వెళ్లే వారికి ఆశ్చర్యం కల్గుతుంది; అక్కడి ఆకాశమంతెత్తు భవంతులు, ముచ్చట గొలిపే ఇళ్లు, కార్లు, సౌకర్యాలు, విలాసాలు, వీధులు, అంగళ్లు చూసి విస్మయంతో మూర్ఛపోతుంటారు - మొదటిసారిగా వెళ్లిన వారు. కానీ తొలిసారిగా జపాన్‌కు వస్తే కల్గేది - ఆనందం. కార్లు, భవనాలు, ఇళ్లు, విలాసాలు, కులాసాలలో అమెరికాకు ఏమాత్రం తీసిపోని దేశమిది. అవొక్కటే అయితే వాటిని చూడడానికి ఇంత దూరం రావలసిన అవసరం లేదు. జపాన్ విశేషం - ఇక్కడి ప్రజల నాగరికత, సభ్యత, సంస్కారం, పరిశుభ్రత, ఎదుటి మనిషి పట్ల ప్రేమ, మనసు స్వచ్ఛత, కల్మశం లేని వ్యవహార శైలి. అమెరికాలో వీటిలో ఏ ఒక్కటీ చూడలేము మనం. అమెరికన్ సంస్కృతిలో వ్యాపారం, వంచన, అహంకారం, స్వార్థం మూర్తీభవించి వుంటాయి; జపాన్ సంస్కృతిలో సహనం, సోదర భావం, సాంప్రదాయం పట్ల అనురక్తి, విశాల హృదయం సాక్షాత్కరిస్తున్నాయి. కుండలో అన్నం వుడకింది లేనిదీ చూడడానికి మొత్తం కుండంతా పోర్లించ వలసిన అవసరం లేదు; ఒక్క మెతుకు పట్టుకున్నా అర్థమై పోతుంది. మూడు రోజులలో ఒక దేశ సంస్కృతి, సమాజ పోకడల మీద అంత విస్తృత స్థాయి నిర్వచనం ఇవ్వడం సాహసంగా కన్పించవచ్చు కానీ - ఒక్క రోజు వున్నా చాలు అన్న నిశ్చితాభిప్రాయం కల్గుతుంది, ఇక్కడ వరకు వచ్చిన వారెవరికైనా.

జపాన్‌లో అన్నిటికంటే నన్ను ఆకర్షించింది - స్వచ్ఛత, శుభ్రత, నగరంలోని రోడ్లు, నివాస ప్రాంతాలు, ఇళ్లు ఎంత శుభ్రంగా వున్నాయో వివరించి చెప్పలేము. సింగపూర్‌లో కూడా రోడ్లు పరిశుభ్రంగా వుంటాయి; కానీ అక్కడ రోడ్డు మీద చెత్త వేసినా, కాగితం విసిరి వేసినా భరించలేనంత జరిమానా పద్ధతి వుంది. ఆ డబ్బు నష్టానికి భయపడి జనం జాగ్రత్తగా మసలుకుంటారు. కానీ జపాన్‌లో అటువంటి నిర్బంధాలేమీ లేవు. మనం రోడ్డు మీద కాగితం వేసినా ఎవరూ ఏమీ అనరు; కానీ ఆ రోడ్లు చూస్తే మనకే మనసు రాదు - చెత్త వేయడానికి. పరిశుభ్రత కానీ, క్రమశిక్షణ కానీ వారి జీవన శైలిలో ఒక భాగంగా మారి పోయినట్లున్నాయి. నడిచేటప్పుడు, కారు తోలేటప్పుడు, రైలు ఎక్కేటప్పుడు, విమానం దిగేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు - సందర్భం ఏదైనా కానీ కఠినమైన క్రమశిక్షణ పాటిస్తున్నారు. ఒకరు చెప్తే చేసేది కాదు - అదొక అలవాటు.

ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో జపాన్ ఒకటి; జపాన్ కంటే వైశాల్యంలో 25రెట్లు పెద్దదైన అమెరికాతో అన్ని విషయాలలో పోటీ పడగలగడం జపాన్‌కే చెల్లింది. జపాన్ ప్రజల తలసరి ఆదాయం - 37,618 డాలర్లట; అంటే ప్రతి జపాన్ పౌరుడూ సగటున ఏడాదికి 16లక్షలా 55వేల రూపాయల రాబడి సంపాదిస్తున్నాడన్న మాట. మన భారతీయుల తలసరి ఆదాయం ఏడాదికి 20వేల రూపాయల లోపు అన్నమాట ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకుంటే జపాన్ ఎంతటి సిరి సంపదలతో తులతూగుతున్నదీ అర్థమౌతుంది. అయితే అక్కడి ప్రజల కుటుంబ జీవనాన్ని దగ్గరగా పరిశీలిస్తే ఆ స్థాయిలో సంపద ఇచ్చే సౌఖ్యం కన్పించడం లేదనడం వాస్తవం. టోక్యో నగరం ప్రపంచంలో కెల్లా అత్యంత ఖరీదైన ప్రదేశం. సామాన్యుడు బ్రతకలేని దుర్భర ప్రదేశం. సిటీ లోపల చదరపు గజం స్థలం 10లక్షల రూపాయలకు పైనే విలువ వుంటుంది. అందువల్ల నూటికి ముప్పాతిక భాగం ఇళ్లు 50 నుంచి 60 గజాల లోపే వుంటాయి.



తమ ఇంజనీరింగ్ నైపుణ్యం నిరూపించుకోవడానికి జపనీయులు నిర్మించుకున్న టోక్యో టవర్ ఇది. 333 మీటర్ల ఎత్తు కల్గిన ఈ స్టీల్ కట్టడం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన, స్టీల్ నిర్మాణం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈఫిల్ టవర్ కంటే కూడా ఇది 13 మీటర్ల ఎత్తు ఎక్కువ. ఆ దేశం రేడియో, టీవీ ఛానళ్ల వారు దీన్ని తమ ప్రసారాలకు వాడుకుంటున్నారు.

అపార్టుమెంట్లు అయితే చదరపు అంగుళం లెక్కలో కొంటారట. వ్యాపార ప్రదేశాలు, అంగళ్లు ఎక్కువగా వుండే రోడ్లలో

తరువాత 7వ పేజీలో


## పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని నేత

**శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి గారు**

కీర్తిశేషులై ఏప్రిల్ 6వ తేదికి
22 సంవత్సరములు నిండుతాయి.
ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ...

భార్య: **సోమిరెడ్డి హైమావతమ్మ**

కుమారుడు:
**సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**
మాజీ మంత్రి

కుమార్తెలు:
**కట్టంరెడ్డి సంయుక్త**
**కేతిరెడ్డి ఉష**

మనుమలు:
**సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి**
**సోమిరెడ్డి అర్జున్**

మరియు కుటుంబ సభ్యులు



స్వర్గీయ శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి

